# ఆశ
# నా
# ఆధార రేఖ

కవితల సంపుటి

---

ఇందిర కొల్లి



# ఆశ - నా ఆధారరేఖ

(కవితల సంపుటి)

సంకలనం

**కె. రామలక్ష్మి**


ప్రచురణ :

**స్త్రీ శక్తి ప్రచురణలు**

304, శ్రీ సాయి అపార్ట్‌మెంట్స్, ఓల్డు ఆర్.టి.ఎ. రోడ్, ఆస్మాన్‌గడ్

న్యూ మలక్‌పేట, హైదరాబాద్-500 036. ఫోన్ : 91-040-24162885

© **మురళి కొల్లి**
యు.ఎస్.ఎ.

సంకలనం
**కె. రామలక్ష్మి**

మొదటి ముద్రణ : 2007

వెల : రూ.90/-
$ 5

ప్రతులకు :
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
విజ్ఞాన్ భవన్, బ్యాంక్ స్ట్రీట్
హైదరాబాద్ - 500001.

ముఖచిత్రం
బాపు

డి.టి.పి
అనురాధా రఘురామ్
ఫోన్ : 040-27621155/9441186831

ప్రింటర్స్

# తాత్వికాన్వేషణలో ఇందిర కవితలు

**శ్రీశ్రీ**ని మహాకవిగా, తాత్విక సంపన్నుడిగా ఆంధ్రదేశం గుర్తించిన సందర్భంలో, ఆయన 'మానవుడా!' అని సంభోదిస్తూ రచించిన పెద్దగేయం (1938) కూడా పేర్కొనదగ్గది.

మనిషిలోని మానవుడినీ, దానవుడినీ, దేవుడినీ, దీనుడినీ, దయాశాలినీ - వేర్వేరు చరణాల్లో పలకరిస్తాడు శ్రీశ్రీ. వినండి :

"దుఃఖమయా! దయాళూ!
పరదుఃఖసహనశీలీ! చీమనుగూడా
చంపటానికి చేతులు రానివాడా! బుద్ధమూర్తీ-"

అటువంటి దుఃఖమయి, దయాళువు - ఒక ఇందిర, ఒక ప్రియదర్శిని- యీ కొద్దిపుటల్లో మనను పలకరిస్తుంది. లౌకికాతీతమైన, ఏదో వున్నతకక్ష్యలో వున్న భావుకతా వీచికల్ని తన అక్షరాంజలితో ఆహ్వానిస్తూ, ఒక్కోసారి లీలగా కన్పిస్తుంది, అంతలోనే అదృశ్యమైపోతుంది. పలుప్రశ్నలు వేస్తుంది. కొన్నిటికి తనే సమాధానాలు చెబుతుంది. కొన్నిటిని విచికిత్స బాటలో విసిరేసి - కనపడని బాటసారిని వెతుక్కోమంటుంది. మరి ఇవన్నీ కవితలే కావు గదా. కొన్ని వచనరూప స్వగతాలు. దినచర్యలో దిగులుమేఘాలు. జరా, మరణ, రుగ్మతలవంటి అనివార్య విధివ్రాతలమీద వ్యాఖ్యలు. ఒక నవ్యభావం, చలింపజేసిన చర్చ - ఏ పుస్తకంలో చదివినా సదసద్విమర్శకు లోనైనా

అనుభూతి. దాని వ్యక్తీకరణకు తెలుగు, ఆంగ్లం రెంటినీ ఆశ్రయించిన ఈ ఇందిర - ఒక విషాద వినయరూపిణి.

ఆమె ఎవరో నాకు తెలియదు. మిత్రులు యీ చిన్న సంకలనం చదవమని కోరారు. తోస్తే నాలుగుముక్కలు రాయమన్నారు. మరి ఆమె ప్రవాస భారతీయవనిత, అమెరికా ఆంధ్ర యువతిగా నాకు తోచింది. There is lot of Nostolgia.

తన రచనా వ్యాసంగానికి ఆరుద్రగారు ప్రేరణ. అంతఃకరణల అడుగుపొరల్లో దాగిన కవితాచరణాలకు ప్రాణం పోసినవారిని స్మరించు కొనటమే ఆమె సున్నిత సాంస్కృతిక వేదనకు చిహ్నం కదా! తన సంస్కార సంపదకు సాధునామం అదే.

ఖలీల్ జిబ్రాన్ గూడా యిక్కడ Quote చేయదగినవాడే. - "నీవు దుఃఖంలో వేదనలో వున్నప్పుడూ, నీ కోరికలు తీరజాలని దూరంలో వున్నప్పుడూ ప్రార్థిస్తావుగదా. కాని నువ్వు ఆనందోత్సాహాలతో వున్నపుడు, భోగభాగ్యాలతో విలసిల్లుతున్నప్పుడు కూడా ప్రార్థిస్తే ఎంత బాగుంటుంది?" అని వివేచిస్తాడు.

నాకు ఆశ్చర్యం వేసింది. పై రెండు దశల్లోనూ ఆమె ప్రార్థనాగీతాలు, ఏదో ఒకరూపంలో ఈపుటల్లో తటస్థపడ్డాయి. ఆమెకు కవితా పరిభాష పూర్తిగా అబ్బకపోయినా, ఆ హృదయభాష మాత్రం కవితాత్మకమైన పరివేదనే అనిపించింది. ఉదాహరణలెందుకు? పుటల్ని తిరగేయండి.

"Poems are forming out of sobs" అంటాడు బోరిస్ పాస్టర్‌నాక్- రష్యన్ ప్రముఖ కవి.

మరికొంత కృషితో ఆమె ఆంగ్ల కవితలకు చెప్పదగినంత గుర్తింపు వచ్చేది. తెలుగులో ఆమె కవితా చరణాలకు ఒక spontaneity కనిపిస్తుంది.

ప్రముఖ సాహితీవేత్తలు విమర్శకులు సృజనాత్మక రచయితలు ప్రొ॥ వి.వి.బి. రామారావుగారు ఆ సహజధారకు ఒక నిర్వచనం చెప్పి వున్నారు.

At the very conception, a poem creates its own context. Space and Structure. కవయిత్రి ఇందిర విషయంలో యిది అక్షర సత్యం.

ఏ రుగ్మతతో విసిగిపోయి, ఆమె ఈ సంక్షుభితలోకానికి గుడ్‌బై అన్నదోగాని ఆమె అభివ్యక్తీకరించిన జీవితేచ్ఛ, Jest for life - తన ఆత్మీయులకు బంధుమిత్రులకు, పాఠకులకు తన వీలునామాగా వదలిపోయిందని నా అభిప్రాయం.

మళ్లీ ప్రొ॥ వి.వి.బి. రామారావుగారి మాటలూ యిక్కడ వర్తించవచ్చు.

Suddenly realizes the futility of all writing in the ultimate context. ఈ ఇందిర ఎప్పుడో ఒకప్పుడు యిట్లాగూడా తలపోసి భూలోక బాంధవ్యాన్ని తెగతెంపులు చేసుకుని వుండవచ్చు.

కవితాకాశంలో ఒక చిన్న నక్షత్రంగా అయినవారి స్వప్నాల్లో ఒక స్నేహపూరిత హసనంగా నిలిచిపోయే - ఇందిరకు - మరణం ఆపాదించటం భావ్యంకాదు!

ఉగాది - సర్వజిత్
సికిందరాబాద్



# ఇందిర

**ఇం**దిరను జ్ఞాపకం చేసుకుంటే - నాకు చాలా ఉత్సాహంగానూ, బాధగానూ వుంటుంది. ఆమె వ్యక్తిత్వం అలాంటిది. భయంకరమైన వేదనని చిరునవ్వు వెనక దాచి హాయిగా గలగల మాట్లాడగల తెగువ ప్రదర్శించిన వ్యక్తి ఆమె. ఆమె సరదాలు అనంతం. ఆమె భావాలకి విద్యుత్ వేగము వుంది. వేదనా వుంది. అందుకే ఇందిరను నేను ఎన్నటికీ మరిచిపోలేను. ఆమె బ్రతికివుంటే ఇంకా సూటిగా ఘాటుగా ఆలోచనాత్మకంగా రచనలు చేస్తూనే వుండేది. పాదరసం వేగం ఆమె భావాలది.

ఇందిరకి రాజమండ్రి చాలా ఇష్టం. అదామె పుట్టిన ప్రదేశం. ఆంధ్రా యూనివర్సిటీలో చదువుకున్న ఇందిరకి లలితకళలంటే చాలా ప్రాణం. ఏదైనా సరే - పట్టువదలని విక్రమార్కుడిలాగా సాధించే ప్రయత్నం చేసి వదిలింది. కవిగాయక పండితుల పట్ల ఆరాధన, వారి భేషజాల పట్ల అసహనం ప్రదర్శించే ఇందిర 'ముక్కుసూటితనం' - అందరికీ అందునా ముఖ్యంగా కొందరికి నచ్చకపోవడం సహజమే కదా. ఆమె మనసును నొప్పించే వ్యాఖ్యలు, రాతలు కూడా చేసి సరదాపడ్డవారున్నారు. ఎంత ఎదిగినా కొందరు అంగుష్టమాత్రులుగా మిగిలిపోతారు కదా! ఇందిర మంచి చిత్రకారిణి. దామెర్లవారి స్కూల్లో కళ అభ్యసించింది. ఎలాగేనా ఒక చిత్రాన్నేనా సంపాదించి యీ సంకలనంలో ప్రచురించాలని నేనూ, ఆమె భర్త శ్రీ మురళిగారూ ప్రయత్నించాం కాని తెలిసినవారెవరూ సహకరించలేదు. చాలా విచారించతగ్గ విషయం.

ఇందిర తొలికవితా సంకలనానికి - అద్భుతమైన కవి శ్రీ నారాయణరెడ్డి గారు ముందుమాట రాశారు. ఈ సంకలనం - ఆశ నా ఆధారరేఖకి సహృదయులెవరా అని నేను శ్రీ శీలా వీర్రాజుగారిని అడిగాను. వారు శ్రీ మునిపల్లెరాజుగారిని సూచించారు. వారు పూనుకుని సేకరించారు. మునిపల్లె రాజుగారు సున్నిత హృదయులే కాదు - అద్భుతమైన రచనాశైలికల కథకులు, కవి. ఈ ఏటి కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి గ్రహీత. వారి రచనాశైలి చాలా ప్రత్యేకమైనది. ఇందిర కవితలపై చక్కని విశ్లేషణ రాశారు. ఆయనకి ఇందిర తెలియదు. ఆమె కవిత్వమే తెలుసు. సహృదయంతో రాసిన యీ ముందుమాటలో ఇందిరినీ, రచననీ చక్కగా అంచనా వేశారు. వారికి - నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఇక ముఖచిత్రం. రేఖలతో మాట్లాడే బాపుగారికి ఎంతో రుణపడివున్నాను.

ఈ పుస్తకాన్ని ఎలాగైనా పూర్తిచేసి ఇందిర పుట్టినరోజైన మే 2వ తేదీకి తేవాలని - నా ప్రయత్నం. క్రిందటి సంపుటి 'ఇందిర కవితలు'కి ఆదరించినట్టే ఈ సంపుటిని కూడా సహృదయ పాఠకులు స్వీకరిస్తారని నా ఆశ. బహుశ ఇది ఆమె చివరి సంకలనం.

20-3-2007
హైదరాబాదు

# విషయసూచిక


తాత్వికాన్వేషణలో ఇందిర కవితలు

ఇందిర

| | | |
|---|---|---|
| 1. | భారతం | 9 |
| 2. | రవాణా | 11 |
| 3. | నిత్యసత్యం | 13 |
| 4. | సాధ్యమా | 15 |
| 5. | మనసు | 16 |
| 6. | ట్రీట్‌మెంట్ | 17 |
| 7. | నవ్వుతున్న గోకులము | 19 |
| 8. | శక్తి | 21 |
| 9. | ఎవరికి వారే | 22 |
| 10. | పిచ్చుకగూళ్లు కాదు – వసుధైక కుటుంబం | 24 |
| 11. | కొరియన్ డాగ్ ఉడ్ ట్రీ | 27 |
| 12. | ఇదేం న్యాయం | 31 |
| 13. | తెల్ల రెక్కల తుమ్మెదలు | 32 |
| 14. | వానలొద్దు | 33 |
| 15. | *O & R* | *34* |
| 16. | యాంత్రిక జీవితం / నిర్మానవత్వం | 35 |
| 17. | ఆశ నా ఆధారరేఖ | 36 |
| 18. | *It is only a dream* | 37 |
| 19. | *Pink Butterflies everywhere* | 38 |
| 20. | ఆమె నవ్వు | 39 |
| 21. | గాంధీగారు | 40 |
| 22. | ఆడకూతురు | 42 |
| 23. | పైన్ ట్రీ | 44 |
| 24. | నిశ్శబ్దం | 45 |
| 25. | విడదీసేదే – యీ ఐశ్వర్యం | 47 |
| 26. | రాత్రి మంచు కురిసింది | 49 |
| 27. | మెరుపులు – అసంపూర్తి రచనలు | 54 |

# భారతం

*భారతం చదవగానే*
*మనందరికీ అర్థం అయిపోయే విషయం*
*ఒకటే*
*ఏ అమ్మమ్మో నాన్నమ్మో*
*అరటిపండొలిచి*
*అరచేత పెట్టినట్టు*
*పాండవులు అతి కొంచెం చెడ్డవారనీ*
*కౌరవులు కూడా అంతా చెడ్డవారు కారనీ*
*అంతా అతి చెడ్డవాళ్లూ*
*అంతా అతి మంచివాళ్లూ*
*ఎక్కడా వుండరనీ*
*అలా ఎక్కడో ఎవడో ఉండాలనుకోవడం*
*ఉంటారనుకోవడం*
*మనకు తెలిసిన ప్రకృతికే విరుద్ధమనీ*

*ఇదా ద్వాపరయుగం కాదు;*
*ఎంచక్కా పాండవులంతా అతి మంచివాళ్లూ*

*కౌరవులు అతి చెడ్డవాళ్లూ అనేసుకుందుకు*

*ఇది కలియుగం కదా*

*అందరమూ అటు కొంచెం - ఇటు కొంచెం*

*కలిపి మూసపోసిన మానవమాత్రులం*

*మనం-*

*మంచి చెడుల కలనేత!*

*అందరం కలిసి వుంటున్నాం*

*ఇంకా కలిసిమెలిసి మనగల్గుతున్నాం*

*మనకి వేరేం కావాలి - అనుకునే వాళ్లమేగాని*

*ఆచరణ మటుకు? కుదరడం లేదేం?*

*ఎలాగన్నదే - పెద్ద ప్రశ్న?*

# రవాణా

రవాణా
సరుకుల రవాణా
అటుదిటు, ఇటుదటు
అక్కడి విక్కడకూ
ఇక్కడి వక్కడకూ
ఎక్కడెక్కడికో రవాణా
బాబూ రవాణా
అది లేకుంటే కాలచక్రగతి
మందగించిపోదూ
మనిషికి దేవుడిచ్చిన
రెండు కాళ్లూ
మనిషే తయారుచేసిన
రెండు చక్రాలూ
ఎద్దు బళ్లు, గుర్రపు బగ్గీలు
నాల్గు చక్రాల శకటాలు
అశ్వ అనశ్వ వాహనాలు
శతచక్రాల లోహ విహంగాలు

*డాట్ కామ్‌ల వరకూ*

*రవాణా సాధనాలు కానివేవి*

*ఏదెటు అన్నది ఎవరికెరుక?*

*Free Shipping, Free discounts*

*Save! Save! Save!*

*ఫెడరల్ ఎక్స్‌ప్రెస్ ఫెడెక్స్ కోరియర్స్*

*పువ్వుల దగ్గిరనుండి పుచ్చకాయలదాకా*

*పచ్చిమిరప నుంచి భగవంతుని కర్పించిన కేశాలదాకా*

*You Name it. We got it*

*We deliver to your Front Door*

*Yes*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Asha+Na+Adhara+Rekha**

* * *